విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 19 సెప్టెంబరు -2025 4 పేజీలు

బార్ లైసెన్సుల కేటాయింపు ప్రక్రియ వేగవంతం : కలెక్టర్ హిమాన్షు శుక్ల

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలో బార్ లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు నిర్వహించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు బార్ లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను దరఖాస్తుదారుల సమక్షంలో నిర్వహించారు. 11 బార్లకు జనరల్ కేటగిరిలో ఒక్కొక్కరే దరఖాస్తు చేయగా, వారికి ఆ బార్ లైసెన్సులను కేటాయించారు. ఇందులో నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో 7 బార్లు, బుచ్చి మున్సిపాలిటీ పరిధిలో ఒక బార్, కావలి మున్సిపాలిటీ పరిధిలో 3 బార్లు ఉన్నాయి. అలాగే అల్లూరు నగరపంచాయతీకి సంబంధించి గీత కులాల కేటగిరిలో ఇద్దరు దరఖాస్తు చేయగా, కలెక్టర్ లాటరీ తీసి ఒకరికి కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ ఎం. శంకరయ్య, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి శ్రీనివాసులు నాయుడు, సూపరింటెండెంట్ జె రమేష్, ఎక్సైజ్ సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రాణాలు తీస్తున్న ఇసుక బకాసురులు

- సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి విమర్శ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సంగం మండలం, పెరమన వద్ద నిన్న జరిగిన రోడ్డు ప్రమాదం లో ఏడుగురు మృతి చెందడం దురదృష్టకర సంఘటన. రోడ్డు ప్రమాదాలు సాధారణంగా దురదృష్టకర పరిస్థితిలో సంభవిస్తాయి కానీ, ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. ఇసుక అధికలోడుతో ఉన్న టిప్పర్ రాంగ్ రూటులో విపరీత వేగంతో కారును ఢీకొనడంతో ఏడుగురు మృతి చెందడం బాధాకరంఅని సిపిఐజిల్లా కార్యదర్శి అరిగెల సాయి అన్నారు. జిల్లాలో పగలు, రాత్రి తేడా లేకుండా, అక్రమంగా ఇసుకను అతివేగంతో భారీ వాహనాలతో తోలుతూ ఎంతోమంది ప్రాణాలను తీసుకున్నా, అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. పెరుమన దగ్గర ఇసుక అధికలోడుతో ఉన్న టిప్పర్ రాంగ్ రూట్లో రావడం వల్ల ఈ ప్రమాదం జరిగిందనిబాధిత కుటుంబాలు కన్నీరుమున్నీరు అవుతున్నారు. మరణించిన వారి కుటుంబాలగోడు వర్ణాతీతం. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, అవినీతి సంపాదన కోసం ఎన్ని కుటుంబాలు బలి తీసు కుంటారు. నెల్లూరు జిల్లాలో జరుగుతున్న

2 లో

ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి సూటి ప్రశ్న

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : టిడిపి నేత రవీంద్ర రెడ్డి, బుజ్జయ్య నాయుడు పై చర్యలు తీసుకోవాలని కాకాని డిమాండ్ చేశారు. మృతదేహాలకు మాజీ మంత్రి కాకాని నివాళులర్పించారు. నెల్లూరు నగరం, 16వ డివిజన్ లోని గుర్రాలమడుగు సంగంలో, సంగం మండలం, పెరమన వద్ద నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినవారి పార్థీవదేహాలను సందర్శించి, నివాళులర్పించి, బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పిన భరోసా ఇచ్చారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు నగర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో కలసి మాట్లాడారు. మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తామన్నారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ సంగం మండలం, పెరుమన దగ్గర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం దురదృష్టకర సంఘటన. రోడ్డు ప్రమాదాలు సాధారణంగా దురదృష్టకర పరిస్థితిలో సంభవిస్తాయి కానీ, ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. ఇసుక అధికలోడుతో ఉన్న టిప్పర్ రాంగ్ రూటులో విపరీత వేగంతో కారును ఢీకొనడంతో ఏడుగురు మృతి చెందడం బాధాకరం. జిల్లాలో పగలు, రాత్రి తేడా లేకుండా, అక్రమంగా ఇసుకను అతివేగంతో భారీ వాహనాలతో తోలుతూ ఎంతోమంది ప్రాణాలను తీసుకున్నా, అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. పెరుమన దగ్గర ఇసుక అధికలోడుతో ఉన్న టిప్పర్ రాంగ్ రూట్లో రావడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని బాధిత కుటుంబాలు కన్నీరుమున్నీరు అవుతున్నారు. మరణించిన వారి కుటుంబాలగోడు వర్ణాతీతం. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, తెలుగుదేశం పార్టీ నాయకుల అవినీతి సంపాదన కోసం ఎన్ని కుటుంబాలు బలి తీసుకుంటారు. నెల్లూరు జిల్లాలో జరుగుతున్న ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణా వల్ల ఇలాంటి ప్రమాదాలు కోకొల్లలుగాజరుగుతున్నాయి. అధికార పార్టీ నేతలు ఉచిత ఇసుక పేరుతో అధిక రేట్లతో అనధికారకంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు అక్రమ

2 లో

వాహన మిత్ర" పథకం కోసం 19లోగ దరఖాస్తు చేసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆటో, మాక్సీ క్యాబ్ వాహన యజమానులు "వాహన మిత్ర" పథకం కోసం సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. 19వ తేదీలోగా దరఖాస్తులను అందించాలని ఆయన సూచించారు. రిజి స్ట్రేషన్ కార్డ్, పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూ రెన్స్, ఫిట్ నెస్ మొదలైన సర్టిఫికెట్లతో దర ఖాస్తులు అందించాలన్నారు. బ్యాంక్ అకౌంట్ కి ఆధార్, ఎన్‌పిసిఐ లింక్ చేసు కోవాలన్నారు. గతంలో (2023 వరకు) ఈ పథకం కోసం దరఖాస్తు చేసిన వారు మరలా దరఖాస్తు చేయావల్సిన అవసరం లేదని, ఇప్పటి వరకు దరఖాస్తు చేయని వారు మాత్రమే సచివాలయాల్లో దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. ఆటో, మాక్సీ క్యాబ్ వాహన యజమానుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

కరేడులో స్వచ్ఛందంగా రైతుల నుండి భూసేకరణ

మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కరేడులో స్వచ్ఛందంగా రైతుల నుండి భూసేకరణ ఇప్పటికే 500 ఎకరాల సేకరణ ఎకరాకు రూ. 20 లక్షల వరకు నష్టపరిహారం భూసేకరణ బాధితులకు ఉపాధి కల్పిస్తాం శాసనమండలిలో రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఇండోసోల్ కంపెనీ ఏర్పాటుచేయబోయే పారిశ్రామిక హబ్ కోసం నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడులో భూములు ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శాసనమండలిలో గురువారం కరేడు భూముల సేకరణపై వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఇప్పటికే 500 ఎకరాలు ఇచ్చేందుకు రైతులు లిఖిత పూర్వకంగా అనుమతినిచ్చారని, 300 ఎకరాలకు నష్టపరిహారం కూడా చెల్లించామని చెప్పారు. రామయపట్నం పోర్టుకు అనుసంధానంగా కరేడులో ఏర్పాటు చేయబోయే పారిశ్రామిక హబ్ కోసం 8,200 ఎకరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని

2 లో

మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం :చంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సంగం మండలం పెరనన గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుంది మృతుల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించిన సీఎం చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలుతెలిపిన మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. సంగం మండలం పెరమన వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడు మంది మృతి చెందిన విషయం తెలిసిందే ప్రమాద విషయం తెలుసుకొని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ప్రభుత్వం ప్రమాదం జరిగిన తీరును అధికారుల వద్ద నుంచి క్షుణ్ణంగా తెలుసుకొని ప్రభుత్వానికి వివరించిన మంత్రి నారాయణ ఏడు మంది మృతుల కుటుంబాలకు పరిహారంగా రూ.5 లక్షల వంతుల ఇవ్వనున్న ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రాణాలు తీస్తున్న ఇసుక బకాసురులు

(మొదటి పేజీ తరువాయి)

ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణా వల్లఇలాంటి ప్రమాదాలు కోకొల్లలుగా జరుగుతున్నాయి. అధికార పార్టీ నేతలు ఉచిత ఇసుక పేరుతో అధిక రేట్లతో అనధికారకంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు అక్రమ ఇసుక దోపిడీయే ధ్యేయంగా కూటమినేతలుపనిచేస్తున్నారు. ఇటీవల కాలంలో సోమశిల నుండి నీరు విడుదల చేస్తే విరువూరు ఇసుక రీచ్ నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు నీటిలో చిక్కుకొని మునిగిపోయిన పరిస్థితులు. ఎస్పీ స్పందించి అక్రమ ఇసుక, గ్రావెల్ జరుపుతూ, అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్న వారిపైకఠినచర్యలు చేపట్టాలి. ఎస్పీరాగద్వేషాలకతీతంగా, పారదర్శకంగా, పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి. పోలీసులు టిప్పర్ తోలిన డ్రైవర్ పైనే కాకుండా, ఈ ప్రమాదానికి కారణంగా భావించే అధిక లోడు ఇసుకను తరలిస్తున్నవ్యక్తులను, వాహన యజమానిపై కూడా కేసు నమోదు చెయ్యాలి తప్పఅధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి, కేసును నీరుగార్చే ప్రయత్నం చేయొద్దని పోలీసు యంత్రాంగాన్ని కోరుతున్నాతిరిగి ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా, అక్రమ ఇసుక గ్రావెల్ తరలింపుపై ఉక్కుపాదం మోపాలని జిల్లా ఎస్పీని డిమాండ్ చేశారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.10 లక్షలలు ప్రభుత్వం తక్షణ సహాయం అందించడంతో పాటు, మరో 10 లక్షలు ప్రమాదానికి కారణమైన వారి నుండి బాధిత కుటుంబాలకు అందించి, ఆదుకోవాలని సిపిఐజిల్లా కార్యదర్శి అరిగెల సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..

(మొదటి పేజీ తరువాయి)

ఇసుక దోపిడీయే ధ్యేయంగా కూటమినేతలు పనిచేస్తున్నారు. ఇటీవల కాలంలో సోమశిల నుండి నీరు విడుదల చేస్తే విరువూరు ఇసుక రీచ్ నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు నీటిలో చిక్కుకొని మునిగిపోయిన పరిస్థితులు. ఎస్పీ స్పందించి అక్రమ ఇసుక, గ్రావెల్ జరుపుతూ, అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలి. ఎస్పీ రాగద్వేషాలకతీతంగా, పారదర్శకంగా, పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి. పోలీసులు టిప్పర్ తోలిన డ్రైవర్ పైనే కాకుండా, ఈ ప్రమాదానికి కారణంగా భావించే అధిక లోడు ఇసుకను తరలిస్తున్న వ్యక్తులను, వాహన యజమానిపై కూడా కేసు నమోదు చెయ్యాలి. సీసీ ఫుటేజీల ఆధారంగా నిజానిజాలు తేల్చలే తప్ప, అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి, కేసును నీరుగార్చే ప్రయత్నం చేయొద్దని పోలీసు యంత్రాంగాన్ని కోరుతున్నాం.- తిరిగి ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా, అక్రమ ఇసుక గ్రావెల్ తరలింపుపై ఉక్కుపాదం మోపాలని జిల్లా ఎస్పీ ని డిమాండ్ చేస్తున్నాం- ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షల రూపాయలను ప్రభుత్వం తక్షణ సహాయం అందించడంతో పాటు, మరో 25 లక్షలు ప్రమాదానికి కారణమైన వారి నుండి బాధిత కుటుంబాలకు అందించి, ఆదుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.- ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, ఆ కుటుంబ సభ్యులకు వారి లేని లోటు తట్టుకొని ముందుకు సాగే ధైర్యం అందించాలని భగవంతుని కోరుకుంటున్నాం.

కరేడులో స్వచ్ఛందంగా రైతుల నుండి భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ప్రారంభంలో రైతులు కొంతమేరకు భూసేకరణపై అనుమనాలు వ్యక్తం చేసినప్పటికీ, కలెక్టర్, భూసేకరణ అధికారులు వెళ్లి రైతులతో చర్చించి వారి అనుమానాలు తీర్చారని చెప్పారు. ఆ గ్రామంలో ఎకరం ఐదు లక్షల రూపాయలు ఉండగా భూసేకరణ చట్టం ప్రకారం రెండున్నర రెట్లు అదనంగా 12.5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అయితే తమవి సారవంతమైన భూములని, రెండు పంటలు పండుతాయని, నష్టపరిహారం పెంచాలని రైతులు కోరడంతో ఎకరాకు 20 లక్షల రూపాయాల వరకు నిర్ణయించామని చెప్పారు. దీంతో రైతులు సమ్మతించి భూములు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. భూ సేకరణ కారణంగా ఉపాధి కోల్పోయే కుటుంబాలకు ఉపాధి కల్పించడం ప్రభుత్వానిదే బాధ్యతని చెప్పారు. పారిశ్రామిక హబ్ ఏర్పాటు ద్వారా వచ్చే ఉద్యోగ అవకాశాల్లో స్థానికులకే మొదటి అవకాశాలు ఇస్తామని చెప్పారు. పరిశ్రమలు స్థాపిస్తేనే ఉద్యోగాలు వస్తాయని, అప్పుడే సంపద పెరుగుతుందని చెప్పారు. నిజమైన పారిశ్రామికాభివృద్ధి కోసం సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. కియా పరిశ్రమ రాబట్టే ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిలో పరుగులు తీసిందన్నారు. వాన్ పిక్ ప్రాజెక్ట్ వచ్చి ఉంటే తమ బాపట్ల జిల్లా రూపురేఖలే మారిపోయి ఉండేవన్నారు. కానీ రేపటి రోజున కరేడు ప్రాంతం కచ్చితంగా ప్రగతి పథంలో దూసుకెళ్తుందన్నారు.

అంగన్వాడీలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేస్తున్నారన్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. గురువారం శాసనసభ తొలి రోజు సమావేశాల సందర్భంగా ఆమె అంగన్వాడీ వర్కర్ల సమస్యలపై గళమిప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ అంగన్వాడీలు అంటే అమ్మ లాంటి సేవలు అందించేవారని, పిల్లల ప్రథమ గురువుగా బాధ్యతలు నెరవేరుస్తున్న వారి పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీ టీచర్లు మీద పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయవలసిందిగా ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఫేస్ యాప్, ఇన్ , అవుట్ లొకేషన్ విధానాలలో ఉన్నసాంకేతిక సమస్యలకారణంగా అంగన్వాడీలు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆమె సభ దృష్టికి తెచ్చారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం కోసం 4200 రూపాయల జీతాన్ని ఒక్కసారిగా 10500 రూపాయలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన జీవో %౯.చీశీ%.116 కి సంబంధించి రాష్ట్రంలో ఉన్నమినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయడంతో పాటు కొత్తగా 4687 హెల్పర్ల నియామకానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లాలో యానాది తెగకు చెందిన గిరిజనులు ఎక్కువగా నివసించేది కోవూరు నియోజకవర్గంలోనేనని, 138 గిరిజన కాలనీలలో దాదాపు 35 వేల మంది గిరిజనులు నివసిస్తున్నారన్నారు. గిరిజన గర్భిణీ స్త్రీలు, పిల్లలు ఎక్కువగా అంగన్వాడీ కేంద్రాల మీద ఆధారపడి ఉంటారని, కోవూరు నియోజకవర్గ పరిధిలో 407 అంగన్వాడి సెంటర్లు ఉంటే వాటిలో 212 అంగన్వాడీ కేంద్రాలు సొంత భవనాలలో కొనసాగుతున్నట్లు చెప్పారు. 115 అంగన్వాడి సెంటర్లు అద్దె భవనాలలో ఉన్నాయని, మరో 80 అంగన్వాడి సెంటర్లు కొన్ని ప్రభుత్వ భవనాలలో తాత్కాలికంగా నిర్వహిస్తున్నారన్నారు. అద్దె భవనాలలో నిర్వహిస్తున్న అంగన్వాడీ సెంటర్లకు సొంత భవనాలు ఏర్పాటు చేసి ఉన్న భవనాలలో మౌలిక సదుపాయాలు కల్పించవలసిందిగా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి కి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ముక్కంటి ఆలయ ఛైర్మన్‌గా కొట్టేసాయి ప్రసాం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయిప్రసాద్ కు అవకాశం దక్కింది. దీంతో ఇంతకాలం ఆశలు పెట్టుకున్న టీడీపీ సీనియరు నేత రంగినేని చెంచయ్య నాయుడుకు మొండి చేయి మిగిలింది. ఇలా జరగడం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి మంచి ఎదురుదెబ్బ అని చెప్పాలి. రంగినేని చెంచయ్య నాయుడుకే ధర్మకర్తల మండలి అధ్యక్ష పదవి అని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి అనేక పర్యాయాలు స్వయంగా చెప్పారు. చెంచయ్య పేరు మాత్రమే ఈయన సిఫారసు చేశారు. అయితే అధిష్టాన నిర్ణయంతో సుధీర్ రెడ్డికి గొంతులో వెలక్కాయ పడ్డట్టు అయింది. ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా రంగినేని చెంచయ్యనాయుడును నియమిస్తారని మొదటి నుంచి ప్రచారం ఉంది. అందులో భాగంగానే కూటమి ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుంచి ఆలయ వ్యవహారాలు అన్నీ చెంచయ్య నాయుడు చూసుకుంటున్నారు. ఆలయ అధికారులు సైతం ఈయనకు ప్రోటోకాల్ వ్యవహారాలు అప్పగించారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా చెంచయ్యనాయుడు అన్నీ తానై వ్యవహరించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆలయ బాధ్యతలన్నీ అధికారులు చెంచయ్యకు అప్పగించారు. అయితే ప్రస్తుతం డామిట్ కథ అడ్డం తిరిగింది.

కొట్టే సాయికి అదృష్టం తలుపు తట్టిన వేళ...

జనసేన జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ కు అదృష్టం తలుపు తట్టిందని చెప్పవచ్చు. శ్రీకాళహస్తిలో జనసేన కీలక నేత వినుత కోటా. అయితే ఈమె తన డ్రైవరు హత్య కేసులో ఇరుక్కుని జైలుకు వెళ్లింది. దీంతో జనసేన నుంచి కొట్టే సాయికి మార్గం సుగమమైంది. వాస్తవానికి కొట్టే సాయి సాధారణ వ్యక్తి.

ఘనంగా రక్త దాతల గ్రూపు వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు : రక్త దాతల వాట్సాప్ సమూహం 9వ వార్షికోత్సవ సందర్భంగా కందుకూరు బాలికల ఉన్నత పాఠశాల వద్ద జరిగిన రక్త దాన శిబిరం, రక్త దాన ప్రోత్సాహకులకు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటీవల మరణించిన అరుదైన ఏ బి నెగెటివ్ గ్రూప్ రక్త దాత నత్తా భానుకిరణ్ చిత్రపటానికి సబ్ కలెక్టర్ మరియు కందుకూరు డివిజన్ డీఎస్పీ సిహెచ్ .వీ. సుబ్రమణ్యం పూల దండ వేసి నివాళులు అర్పించారు. తను కళాశాల రోజుల నుంచి కూడా రక్తదానం చేస్తున్నానని, మా నాన్న వైద్య వృత్తిలో ఉండి తరచుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేవారు అని సబ్ కలెక్టర్ అన్నారు. ఈ రోజు స్వచ్ఛందంగా రక్త దానం చేయాలని వచ్చిన అందరినీ అభినందించారు. డీఎస్పీ సి.హెచ్.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి ఏటా పోలీసు అమర వీరుల దినం సందర్భంగా తమ డివిజన్ పోలీసులు అత్యధికంగా రక్త దానం చేస్తుంటారు, అంతే కాక మా కానిస్టేబుల్స్ సుదూర ప్రాంతాలకు వెళ్ళి గుండే బైపాస్ సర్జరీ వంటి రోగులకు అవసరమైన అరుదైన గ్రూపుల రక్తం ఇచ్చి కాపాడుతున్నారని అభినందించారు. కందుకూరు సిఐ.అన్వర్ బాషా మాట్లాడుతూ రక్తం ఫ్యాక్టరీలలో తయారు కాదు, మానవత్వం ఉన్నవారు ఒకరి ప్రాణాలు కాపాడాలనీ దానం చేస్తేనే దొరుకుతుంది, అలాంటి మాన వతా మూర్తులందరికీ అభినందనలు అన్నారు. సక్షమ్, రెడ్ క్రాస్ కార్యకర్తలు, బీసీ హాస్టల్, విద్యార్థులు, పలువురు యువకులు, పోలీసులు, రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్త దాన ప్రోత్సాహకులకు, రక్త దాత లకు సి.ఐ అన్వర్ బాషా శాలువాలు కప్పి, మెమెంటోలతో సన్మానించారు.

రిసెప్షన్ విభాగంపై అదనపు ఈవో సమీక్ష

తిరుమల : సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేది వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో రిసెప్షన్ విభాగంపై టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి గురువారం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతి గదుల కేటాయింపునకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే వీఐపీలకు వసతి సౌకర్యంలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా రిసెప్షన్, ప్రోటోకాల్ విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. విశ్రాంతి గృహాలను పరిశీలించి ఏవైనా మరమ్మతులు ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ఆలయంలో విధులు నిర్వహించే ఉద్యోగులు క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. అంతకు పూర్వం ఆయన అన్న ప్రసాద విభాగ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను కూడా



సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణ, రిసెప్షన్ డిప్యూటీ ఈవో భాస్కర్, వీజీవో సురేంద్ర, ఓఎస్డీ సత్రా నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయశాఖ

శ్రీ పద్మావతి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానము

వెంకన్నపురం గ్రామం, కొడవలూరు మండలం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా

టెండరు ప్రకటన

శ్రీ పద్మావతి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం ముందు మూడు అంతస్తుల రాజగోపురం నిర్మాణం చేయుటకు టిటిడి శ్రీ వాణీ ట్రస్ట్ ద్వారా ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలిచియున్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ క్రింది వెబ్‌సైట్ నందు టెండర్ వివరములు చూడవచ్చును.

వెబ్‌సైట్ అడ్రసు **"https//tender.ap.eprocurement.govt.in"**

ఇట్లు: కార్యనిర్వహణాధికారి

పిల్లలకు అరోగ్యకర అల్పాహారాలు అలవాటు చేయాలి : సౌజన్య

విశాలాంధ్ర -రాపూరు : ఈ నెల 17నుండి అక్టోబర్ 16వ తేది వరకు జరుగు పోషణ్ మాసోత్సవాలలో బాగంగా సిడిపిఓ పర్వేక్షణలో గురువారం మండలంలోని వేపినాపి సెక్టార్ పరిది లోని గిలకపాడు సచివాలయం, కంబాలపల్లి సచివాలయంలలో సూపర్ వైజర్ పి.సౌజన్య అద్వార్యాన వైద్యాధికారి డాక్టర్ సూర్య దర్మేంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లులకు,బాలింతలకు గర్భవతులకు శిశువులు,చంటి పిల్లలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు తల్లులు,బాలింతలు, గర్భవతులు, అశా లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పారిశుధ్యం పనుల్లో 7వవార్డు సభ్యురాలు

విశాలాంధ్ర-రాపూరు : రాపూరులో 7వ వార్డు సభ్యురాలు సయ్యద్ ఆరీఫా పారిశుధ్యం పనుల్లో కార్మికులతో తమతమ వార్డుల్లో దగ్గర వుండి పారిశుధ్యం పనులను దగ్గర వుండి చేయించారు. వీధి దీపాలు,వార్డు స్థానికులకు ఎటువంటి సమస్యలు వున్న తన వంతు సేవలందిస్తున్నారు. సయ్య ద్ ఆరీఫా విద్యావంతురాలు, రాష్ట్ర ఎస్టీ, ఎస్సీ,బిసి,మైనారిటీ యునై టెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు గా సేవలందిస్తున్న సయ్యద్ ఆరీఫా, స్థానికులచే అబినందనలు పోందుతున్నారు.

ఆకలి వలస శ్రీ బుగ్గేశ్వరస్వామిదేవ స్థానంలో మాసశివరాత్రివేడుకలు

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలంలోని ఆకిలివలస శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి అభయారణ్యంలో వెలసియున్న బుగ్గేశ్వర స్వామికి 20వ తేది శనివారం ఏడవ మాసశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. ఉదయం 8గంటల నుండి పంచామృతాభిషేకాలు, హెూమం, మహాపూర్ణా హుతి, ఉదయం 11 గంలకు శివపార్వతుల కళ్యాణం,మధ్యాహ్నం 12గంటలకు అన్నప్రసాదం ఉభయ దాతలుగా పెనుబర్తి గ్రామస్తులు నిర్వహిస్తారు. కావున భక్తులందరూఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కాగలరన్నారు.

ఉప ఖజానా కార్యాలయం తనిఖీ

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక ఉప ఖజానా కార్యాలయాన్ని జిల్లా ఖజానా డిప్యూటీ డైరెక్టర్ డి గంగాద్రి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగ సూచనలు సలహాలు ఇచ్చారు అనంతరం ఆయన మాట్లాడుతూ వార్షిక తనిఖీల్లో భాగంగా ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. రికార్డులు నిర్వహణ పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగులు, పెన్షనర్ల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సకాలంలో సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ఖజానాధికారి ఉస్మాన్, సీనియర్ అసిస్టెంట్లు ఎం. శ్రీనివాసులు, బి. ప్రసాద్ పాల్గొన్నారు.

అత్తింటివారిపాలెంలో రాష్ట్రీయ పోషణకార్యక్రమం..

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని 2 సెక్టార్ లో సీడీపీఓ కె. ఉషారాణి మేడం అధ్యక్షతన 8 వ రాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమం బుధవారం అత్తింటివారిపాలెం అంగన్వాడీ సెంటర్ లో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఈకార్యక్రమం సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ 16 వ తేదీ వరకు జరుగుతుందని ఈ కార్యక్రమంలో ఆరోగ్యవంతమైన మహిళ -శక్తి వంతమైన కుటుంబా నికి బలమైన పునాది అనుథీమ్‌తో ఆక్టివిటీ చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు గురించి అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో తల్లులకు న్యూట్రియస్ కాంప్లీమెంటరీ ఫుడ్ రెసిపీస్ మీద కాంపి టీషన్ పెట్టి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం నకు సీడీపీఓ కె. ఉషారాణి, సూపెర్వైజర్ సునీత,ఏ ఎన్ ఎం రత్నకుమారి, ఆశ,మహిళా సంరక్షణ కార్యదర్శి వాణి, అంగన్వాడీ కార్యకర్తలు రాధ, భారతి, మనోహర్ ఆయా ప్రసన్న గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇసుక బకాసుర దాహానికి ఏడు నిండు ప్రాణాలు బలి :జనసైనికులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పెరమన వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల మృతదే వారిదేహాలను గుర్రాల మడుగు సంఘం వద్దకు చేరుకొన్ని జనసేన నాయకులు పరామర్శించారు.. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం తరఫున అన్ని విధాల మద్దతుగా నిలుస్తామని తెలిపారు.భవన నిర్మాణ కార్మికులు పొట్ట కాలుతున్నాయంటూ కూటమి ఉచిత ఇసుక విధానాన్ని ప్రకటిస్తే అదుపు తప్పి భకాసుర ఇసుక భూ స్వాముల దాహానికి నేడు నిండు ప్రాణాలు బలి అయ్యాయి.డాక్టర్ చదివిన నా బిడ్డ పైకెక్కిన ట్రాక్టర్ కూడా ప్రమాదానికి గురైన వ్యక్తి ఎలా ఉన్నారో చూడకుండా రెండో ట్రిప్ కి వెళ్ళిన పరిస్థితిఎదురయిందనీ అన్నారు.కొత్త ఎస్పీ వస్తున్నారంటూ ఇసుక కాంట్రాక్టర్లు రెండు మూడు రోజులు సెలవులు ఇచ్చిన పరిస్థితి ఉంది.18 టన్నుల ఇసుక టిప్పర్లు మోయాల్సి ఉంటే దాదాపుగా 25 టన్నుల వరకు ఉన్నపరిస్థితి ఏర్పడింది.ఉచితంగానే కదా అని 18టన్నులకు కట్టి అదనంగా దోచుకుంటున్న వీరి దాహం రోడ్లు దెబ్బ తినడానికి అనేక రకమైన ప్రమాదాలకు కారణమవుతున్నాయి.ఈ విషయాన్ని మంత్రి నారాయణ అధికారులు దృష్టికి తీసుకెళ్తాం. ఇసుక టిప్పర్ల ప్రమాదాలకు శాశ్వత పరిష్కా రాలు చూపమని అడుగుతాంన్నారు. నారా యణ ఇప్పటికే నష్టపరిహారం ఇద్దామని, కుటుంబాలను ఆదుకుందాం అని తెలిపారు. జనసేన పార్టీ తరఫున పవన్ కళ్యాణ్ ,వేములపాటి అజయ్ కూడా వారి కుటుం బాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారికి అన్ని రకాలుగా మద్దతుగా నిలిపిస్తామని తెలి పారు.ఈ సందర్భంగా గునుకుల విజయలక్ష్మి మాట్లాడుతూ టిప్పర్లకు నియమ నిబంధనలు లేవు. వీఐపీ పాస్ వచ్చినట్లు పరిగెడుతుంటాయి.16 డివిజన్ గుర్రాలు మడుగు సంఘం లో పేద బలహీన మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపు తెలుపుతూ వారి కుటుంబాలను అన్ని విధాలా మద్దతుగా నిలబడతామని ప్రభుత్వం తరపును తెలపడం అయింది.భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలి. బాడీలను తీయ దానికి దాదాపు రెండు గంటలు అధికారులు శ్రమించాల్సి వస్తుంది. ఓవర్ వెయిటేజ్ వల్లే ఇది జరిగింది, నియంత్రించాల్సిన బాధ్యత అధికారులకు ఉందని తెలిపారు.ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,వారి సతీమణి నెల్లూరు మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గునుకుల విజయలక్ష్మి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరామరెడ్డి,బెల్లపు సుధా మాదవ్,సీనియర్ నాయకులు శ్రీరామ్, కార్యాలయం ఇన్చార్జి జమీర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్లో రాష్ట్రీయ 8వ పోషణ మాసమహోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని 8,9,10 వార్డుల సంబంధించి కామాటి హరిజనవాడ,రామచంద్రపురం,నజీర్ తోట అంగన్వాడి సెంటర్లో రాష్ట్రీయ ఎనిమిదవ పోషణ మహెూత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ వి.శకుంతల పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈ నెల 17 తేది నుండి అక్టోబర్ 17 వరకు జరుగుతాయి. గురువారం అంగన్వాడి సెంటర్లలో తల్లులకు ఊబకాయం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఊబకాయం అనేది శరీరంలో అధిక మొత్తంలో కొవ్వు పేర్కొనడం వలన ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతుందని, చక్కెర,నూనె ఎక్కువగా ఉండే ఆహారం తినడం వల్ల ఊబకాయం దారి తీస్తుంది. కావున మంచి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు యం.ఎస్.కె. ప్రశాంతి,సి.ఉమామహేశ్వరి,కె.సుదర్శన, బి.రజని, వర్కర్లు మౌనిక,బి. రాజేశ్వరి,యం.అనూష మరియు తల్లులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర-ఉదయగిరి : రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని రైతు నాయకులు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎల్.రామ్మోహన్‌కు రైతు నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రీ సర్వేలో 320 తప్పులు జరిగాయని వాటి కారణంగా మండల పరిధిలోని బండగాని పల్లి పంచాయతీ రైతులు ప్రభుత్వ పథకాలు అందక బ్యాంకు రుణాలు రీ షెడ్యూలు కాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత తాసిల్దార్ జరిపిన రీ సర్వే తో ఈ తప్పిజాలు అధికమయ్యాయని పేదల భూములు పెద్దలకు మారాయి తప్ప రిజిస్ట్రేషన్ జరిగిన భూములు కూడా నేటి వరకు పాస్ బుక్కులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పంచాయతీలో నెలకొన్న సమస్యలపై జిల్లా ఉన్నత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన తహసిల్దార్ సమస్యలు ఎదుర్కొంటున్న రైతులు వివరాలను తెలిపితే మంగళవారం నుంచి ప్రత్యేకంగా నేను తమ సిబ్బంది విఆర్ఓ సర్వేర్లతో రికార్డులను పరిశీలించి గ్రామం కొచ్చి సమస్యలను పరిష్కరిస్తామన్నారు

పేద మహిళ వైద్యానికి రూ.10వేలు సాయం

విశాలాంధ్ర - కందుకూరు : కందుకూరు పట్టణం కాళిదాసు వారి వీధిలో నివాసం ఉంటున్న నాగసూరి శ్రీలక్ష్మి అనే పేద మహిళ గత కొన్ని నెలలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆమె కుటుంబం ఆర్థిక ఇబ్బందుల వలన వైద్యం నిమిత్తం దాతల కోసం ఎదురుచూస్తున్నారు.మన కందుకూరు పట్టణానికి చెందిన వేముల సుకుమార్ గుప్తా (వి.పి.జె. జ్యువెలరీ) మిత్రుల ద్వారా ఈ విషయం తెలుసుకొని ఈరోజు ఆమె వైద్యం నిమిత్తం రూ. 10 వేలు నగదును, పసుపు కుంకుమలతో చీరను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మిత్రులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, గుర్రం చిన్న అల్లూరయ్య, ఓరుగంటి శివ శంకర్ రావు పాల్గొన్నారు.

షిరిడి సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు పూజలు

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం స్వామివారికి ప్రత్యేక అబిషేకాలు పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్న ప్రసాద సమర్పణ కార్యక్రమం చేశారు అర్చకులు శశి కుమార్ శర్మ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయి భక్త భజన బృందం వారిచే భజనలు నిర్వహించారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా మనుబోలు గ్రామానికి చెందిన వేద వ్యాసు, జయలక్ష్మి దంపతులు వీరి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

చుండి ఆదర్శపాఠశాలలో మట్టి ఆరోగ్యకార్డులపై అవగాహన

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని చుండిలోని మోడల్ స్కూల్‌లో మట్టి ఆరోగ్య కార్డులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మండలవ్యవసాయశాఖ అధికారి కె.వి.శేషా రెడ్డి మాట్లాడుతూ, నేల ఆరోగ్యం ఎంత ముఖ్యమో వివరించారు. నేల పరీక్షలు చేయించడం వల్ల ఏ పంటకు ఏ రకమైన పోషకాలు అవసరమో తెలుస్తుందన్నారు. గీతా ప్రకాష్ మాట్లాడుతూ, ప్రతి రైతు మట్టి ఆరోగ్య కార్డును పొందాలని, దానిలోని సూచనల ప్రకారం వ్యవసాయ పద్ధతులను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వలేటివారపాలెం మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి, లింగసముద్రం, మండల వ్యవసాయ అధికారి, (ఎం ఏ ఓ) సి.హెచ్.వి.ఎల్. దుర్గ, కందుకూరు ఎస్ టి ఎల్ వ్యవసాయ అధికారి (ఏ ఓ) వి. గీతా ప్రకాష్, కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకకె) నుండి వ్యవసాయ ఇంజనీరింగ్ విభాగం విషయ నిపుణుడు (ఎస్ ఎం ఎస్) వివేక్ కుమార్ ,పాఠశాల ప్రిన్సిపాల్ పి శ్రీవెంకటేశ్వర్, ఉపాధ్యాయులు,పెద్దలు,రైతులు,విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వరల్డ్ విజన్ సంస్థ క్రీడా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు : మండలంలోని మాచవరం, పలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు క్రీడా సామాగ్రిని వరల్డ్ విజన్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు ఎం. నాగ కుమార శర్మ, కె. సుబ్బారెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగ కుమార శర్మ మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని విద్యార్థులకు వరల్డ్ విజన్ వారి చేయూత అభినందనీయమని తెలిపారు. మండల విద్యాశాఖాధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు, ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా కింద రిజర్వేషన్ ఉంటుందని, చిన్నప్పటి నుంచే క్రీడలు పట్ల మక్కువ పెంచుకోవాలని విద్యార్థులను కోరారు. క్రీడల ద్వారా, సమయపాలన, క్రమశిక్షణ అలవాటు అవుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా వరల్డ్ విజన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ యెషయా విద్యార్థులకు అవసరమైన క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరల్డ్ విజన్ వారికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస రావు, ఎస్ కె షౌకతుల్లా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాసవి కాలనీలో పౌష్టిక ఆహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు ప్రాజెక్టు, ఏ ,సెక్టార్ లోని వాసవి కాలని అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ ఉషారాణి ఆధ్వర్యం లో సూపర్ వైజర్ ఎస్.కె షకీలా బేగం పౌష్టికాహార మాసోత్సవాలు జరిపారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉషారాణి మాట్లాడుతూ స్థూలకాయం ఉన్నపిల్లల కు నూనె చక్కెర వాడక తగ్గించాలని చిరుధాన్యాల ను ఎక్కువగా ఉపయోగించాలని తెలుపు పదార్థాలను అంటే చక్కెర బియ్యం మైదా పిండి వంటి వాటిని తగ్గించాలని ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తినడం అలవాటు చేసుకోవాలని తెలియచేశారు తర్వాత గర్భవతులకు ఎత్తులు బరువులు తీసి తల్లులకు సలహాలు సూచనలు ఇచ్చితిరి ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సునీత ఈశ్వరమ్మ హసీనా ఇర్ఫాన మెరమ్మ స్నేహలత సుజాత పాల్గొన్నారు

క్రీడా పోటీలు ప్రారంభించిన ఎంఈఓ అనంతలక్ష్మి

విశాలాంధ్ర-ఆత్మకూరు : గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆత్మకూరు ప్రభుత్వఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో ఆటల పోటీలను మండల విద్యా శాఖ అధికారి అనంతలక్ష్మి ప్రారంభించారు. ఈ ప్రారంభించిన క్రీడల్లో అండర్ - 14, అండర్ - 17 బాల బాలికలు మరియు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, యోగ, అథ్లెటిక్స్ గేమ్సులో కూడా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలకు మండల స్థాయిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల పాఠశాల నుండి దాదాపు 250 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు

డివిజన్ స్థాయి లో జరిగే పోటీల్లో కి ఎంపిక చేస్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ కె.వి. కృష్ణ, మండలంలోని అందరూ వ్యాయామ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళ శక్తి వంతమైన కుటుంబానికి పునాది- షంషాద్ బేగం

విశాలాంధ్ర - రాపూరు : ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం ను వేంకటగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి లోని డక్కిలి మండలం నాయుడు పాళేం గ్రామంలో సిడి పిఓ షంషాద్ బేగం ప్రత్యక్షపర్యవేక్షణలోనిర్వహించడం జరిగిందని సిడి పిఓ షంషాద్ బేగం తెలియజెసారు .ఈ సందర్భంగా బేగం మాట్లాడుతూ మాసో త్సవం లో భాగంగా పిల్లల్లో స్థూల కాయ నివారణకు చక్కెర మరియు నూనె వినియోగం తగ్గించాలని పిల్లల్లో చిన్నతనం నుంచి జంక్ ఫుడ్ ను అలవాటు చేయరాదని న్యూట్రిషన్ ఫుడ్ ను పిల్లలకు అలవాటు చేయాలి చిన్న ప్పటి నుంచి ఎక్కువ స్వీట్స్ పెట్ట రాదని తల్లులకు సిడిపిఓ షంషాద్ బేగం అవగాహన కల్పించడం జరి గింది. ప్రొఫెసర్ బిందు ప్రియాంక తల్లులు ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి తల్లి ఆరోగ్య పరీక్షలు చేయిం చుకోవాలని, తల్లులు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉం టుందని అన్సర్ మరియు రక్తహీన త లేకుండా టెస్టులు చేయించు కోవాలని కేంద్రంలో ఇచ్చే పౌష్టికా హారం ను వారు మాత్రమే తినాలని పిల్లలకు ప్రతినెలాబరువులుతీయిం చాలని తెలియజేశారు.సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి మహిళ ఆరోగ్య కరంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని గర్భవతులు ఆరో గ్యంగా బిడ్డకు జన్మనివ్వాలని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ షంషాద్ బేగం, మెడికల్ ఆఫీసర్, సర్పంచ్, సి సి హెచ్ ఓ సుకుమారి, ఎంఎల్ హెచ్పి శివకు మారి, అంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడి సహాయకులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నరు..

ఏపూరులో జామాయిల్ పెరికించి పొలం యజమానిపై దాడి

విశాలాంధ్ర-రాపూరు :మండలంలోని ఏపూరు గ్రామంలోని లెక్కల పిచ్చి రెడ్డికి సంబంధించిన పొలం సర్వే నేంబర్ 954లో 1 ఎకరా,సర్వే నేంబర్ 18,19,లో 89 సేంట్ల భూమిలో జామాయిల్ వుంది. లేక్కల పోలురెడ్డి, లేక్కల రామి రెడ్డి, కొండా పాపయ్య, దౌర్జన్యంగా నా పోలంలోని 89 సేంట్లలో వున్న జామాయిల్‌ను పెరికించి నాపై దాడి చేసి నా పోలంలోకి రానివ్వకుండా నాపై దాడి చేస్తూన్నారని లెక్కల పిచ్చి రెడ్డి ఆవేదనతో తెలియజేసారు.

పిఎంఏవై 2.0 ఆంగికార్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- దగదర్తి : ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పి.ఎం.ఏ.వై) 2.0 హౌసింగ్ పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా ఆంగికార్ పోస్టర్‌ను కావలి మున్సిపాలిటీ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పి.ఎం.ఏ.వై పథకం కింద అర్హులైన నిరుపేదలకు స్వంత ఇల్లు కల్పించడం కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఇల్లు ప్రతి కుటుంబానికి ఒక ఆవశ్యకతని, ఆ అవసరాన్ని తీర్చడమే ఈ పథకంతో సాధ్యం అవుతోందన్నారు. కావలి పరిధిలో అనేక కుటుంబాలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నాయని ఆయన తెలిపారు. అంతేకాక, ఆంగికార్ పోస్టర్ ద్వారా ప్రజల్లో హౌసింగ్ పథకం గురించి పూర్తి అవగాహన కలుగుతుందని, అర్హులైన వారు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పథకం అమలులో పారదర్శకత, వేగం కోసం అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. కావలి మున్సిపాలిటీ సిబ్బంది, హౌసింగ్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమాఖ్యలోని పొదుపు గ్రూపు సభ్యులకు పెరటి కోళ్లు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:గురువారం బుచ్చి మండల సమాఖ్య లోని పొదుపు గ్రూప్ సభ్యుల 100యూనిట్స్ పెరటి కోళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీధర్, ఎంపీపీ శ్రీనివాస్, కెనరా బ్యాంక్ మేనేజర్, సీసీలు, వివోఏలు,పొదుపు సభ్యులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి సోమిరెడ్డి పెద్దపేట :నీలం మల్లికార్జున యాదవ్

విశాలాంధ్ర-ముత్తుకూరు : సర్వేపల్లి నియోజకవర్గంలోని గిరిజనుల అభివృద్ధికి, సంక్షేమానికి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పెద్దపీట వేశారని టిడిపి మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ తెలిపారు. మండలంలోని పైనాపురం దేవర దిబ్బ గిరిజన కాలనీకి చెందిన విద్యార్థులు ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే ముసునూరు వారి పాలెం కు మూడు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి, తిరిగి మూడు కిలోమీటర్ల దూరం సాయంత్రం ఇంటికి రావాల్సిన పరిస్థితి రావడంతో గిరిజన విద్యార్థులు ఉన్నత పాఠశాల దూరం కావడంవల్ల స్కూలు మానేసే పరిస్థితి ఉందని తెలిపారు. ఈ గిరిజన విద్యార్థులు రోడ్డుపై నడిచి వెళుతూ ఇటీవల ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు సర్వేపల్లి శాసనసభ్యుడు పరిశీలించడం జరిగిందన్నారు. దీంతో గిరిజనుల విద్యార్థుల భవిష్యత్తు కోసం సెయిల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ యాజమాన్యంతో చర్చించి విద్యార్థులు ఉదయం స్కూలుకు వెళ్లి తిరిగి సాయంత్రం వచ్చేందుకు వారికోసం టెంపో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గురువారం ప్రాజెక్టు ప్రతినిధులతో కలిసి జెండా ఊపి స్కూల్ వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం లో అనేకమంది గిరిజనులకు కనీసం ఆధార్ కార్డు కూడా లేకుండా ఉండడంతో స్పందించిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెంటనే వారందరికీ జిల్లా ఉన్నతాధికారులతో చర్చించు ఆధార్ కార్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందాలంటే ఆధార్ కార్డు తప్పనిసరిగా మారిందని అలాంటి ఆధార కార్డు కూడా ఇప్పటివరకు ఆ కుటుంబాలకు లేకపోవడం విచారకరమైన భావించిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వారికి తక్షణం ఆధార్ కార్డు చేయించారన్నారు. ఒకవైపు ప్రభుత్వం వైపు నుండి సంక్షేమ పథకాలను వారికి వర్తింపజేస్తూ, ప్రాజెక్టులతో చర్చించి గిరిజనులకు అవసరమైనటువంటి మౌలిక వసతులను కూడా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేయిస్తున్నారని తెలిపారు. గతంలో ఈ ప్రాంతంలో శాసనసభ్యులుగా పని చేసిన పాలకులు ప్రాజెక్టుల నుండి కమిషన్ దండుకున్నారు తప్ప, ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు ఒక్క పని కూడా చేయించలేదని తెలిపారు. దేవర దిబ్బ గిరిజన కాలం నుండి సుమారు 25 మంది గిరిజన విద్యార్థులు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకోవాలంటే తప్పనిసరిగా ముసునూరు వారి పాలెంలో ఉన్న ఉన్నత పాఠశాలకు వెళ్లాల్సి ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావలి విజయ్ కుమార్, సెయిల్ ప్రాజెక్టు ప్రతినిధులు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, నాయకులు పట్టపు శోభన్, పట్టపు రమేష్, దాసరి రమేష్, వాయిల జనార్ధన్, అక్కయ్య గారు ఏడుకొండలు, శంకర్ పాల్గొన్నారు.